ప్రజాశక్తి

బుధవారం 3 మే 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ధరల్లేక పసుపు రైతు డీలా

- ఐదేళ్లుగా తగ్గుతున్న విస్తీర్ణం
- దుంపకుళ్లుతో 25 శాతం తగ్గిన దిగుబడి
- కొంపముంచిన జిల్లాల పునర్విభజన
- బీమాకు విస్తీర్ణం గరిష్ట పరిమితిని తగ్గించాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

దిగుబడి తగ్గి, ధరల్లేక, బీమా సదుపాయం అందక జిల్లాలో పసుపు రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఐదేళ్లుగా ప్రతి ఏడాదీ సాగు విస్తీర్ణం క్రమంగా తగ్గుతూ వస్తోంది. 2018-19లో 12,057 ఎకరాలు, 2019-20లో 11,277 ఎకరాల్లో సాగు చేయగా 2020-21లో 10,645 ఎకరాల్లో సాగు చేశారు. 2021-22లో 8,166 ఎకరాల్లో, 2022-23లో కొత్త జిల్లాలో కేవలం 3864 ఎకరాల్లోనే సాగు చేశారు.

ఎకరాకు రూ.లక్షన్నర వరకు పెట్టుబడి పెట్టారు. 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని భావిస్తే కేవలం 25

2లో

దుగ్గిరాలలో నేడు పసుపు రైతుల రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రమైన దుగ్గిరాలలోని టర్మరిక్ అసోసియేషన్ హాలులో పసుపురైతుల రాష్ట్ర సదస్సును బుధవారం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో రైతుసంఘం నాయకులు మంగళవారం సమావేశమయ్యారు. జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్ మాట్లాడుతూ పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినా స్పందించడం లేదని చెప్పారు. దీనిపై మరింత ఒత్తిడి తెచ్చి సాధించేందుకు దుగ్గిరాలలో తొలిసారిగా రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. సదస్సు అనంతరం అన్ని రాష్ట్రాల్లోనూ సదస్సులు నిర్వహించి ఆలిండియా పసుపు సంఘాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఆ సంఘం ద్వారా జాతీయ స్థాయిలో పోరాడి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచుతామని చెప్పారు. పసుపు రైతులకు ఉపశమనం కలగాలంటే పంటను సత్వరమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా నాయకులు

2లో

జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆంద్ర మాల్యాద్రి, అభ్యర్థులు

1998 డిఎస్‌సి అభ్యర్థులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

డిఎస్‌సి -1998లో అర్హత సాధించిన అభ్యర్థులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి, 1998 డిఎస్‌సి పోరాట కమిటీ కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. డిఎస్‌సి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ గుంటూరు కలెక్టరేట్, డిఇఒ కార్యాలయం ఎదుట మంగళవారం భారీధర్నా నిర్వహించారు. ధర్నాలో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాల్యాద్రి మాట్లాడుతూ 1998 డీఎస్సీలో క్యాలిఫై అయిన అభ్యర్థులకు రోస్టర్ విధానం, రిజర్వేషన్లను పరిగణలోకి తీసుకుని వారికి న్యాయం చేయాలని కోరారు. ఆనాటి ముఖ్యమంత్రులు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, కె.రోశయ్య, ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎన్.చంద్రబాబునాయుడు 1998 డిఎస్‌సి అభ్యర్థులను పట్టించుకోలేదని, జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఆధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక 2022లో 98 క్యాలిఫైడ్ అభ్యర్థులను 5887 మందిని తీసుకుంటామని అసెంబ్లీలో ప్రకటించినా ఆచరణలో 4072 మందిని మాత్రమే తీసుకున్నారని తెలిపారు. నియామక ప్రక్రియలో రోస్టర్ విధానం, రిజర్వేషన్లు పాటించకపోవటం వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ,

2లో

బాపట్ల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, రైతు నాయకులు

విస్తరణ కోసం మరోసారి వినతి

- గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకూ పొడిగించాలని బాపట్ల జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన ఎమ్మెల్సీ, రైతు నాయకులు
- నిధులు కేటాయించి పనులు చేపట్టాలని వినతిపత్రం

5 లో

సిఆర్‌డిఎ పరిధిలో లేఅవుట్‌ల అభివృద్ధిని వేగవంతం చేయాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

8 లో

ఉక్కుఉద్యమ భగ్నానికి యత్నం

నేటి రాస్తారోకోలను అడ్డుకునేందుకు నాయకులకు పోలీసుల నోటీసులు

ప్రజాశక్తి - గుంటూరు

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు పరం కాకుండా అడ్డుకునేందుకు సాగుతున్న పోరాటానికి మద్దతుగా నేడు రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆందోళనలను అడ్డుకునేందుకు పోలీసులు చర్యలు మొదలుపెట్టారు. నాయకులకు నోటీసులు ఇచ్చి ఆందోళనలో పాల్గొనకుండా కట్టడికి ప్రయత్నిస్తున్నారు. అయితే ముందస్తు అరెస్టులు, నోటీసులతో ఉద్యమాన్ని ఆపలేరని సిఐటియు గుంటూరు నగర తూర్పు ,పశ్చిమ కమిటీల ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు అన్నారు. రాస్తారోకోని భగ్నం చేయాలని పోలీసులు ప్రయత్నం చేస్తున్నారని, అందులో భాగంగా సిఐటియు నాయకులకు, విద్యార్థి సంఘం నాయకులకు నోటీసులు ఇవ్వడం స్టేషన్లకు

2లో

గుంటూరులో సిఐటియు నాయకులు కె.శ్రీనివాస్, ఫిరంగిపురం మండలం పొనుగుపాడులో మస్తాన్‌వలికి నోటీసులు ఇస్తున్న పోలీసులు

ఉరుకులు-పరుగులు

తెనాలి మండలంలో మొక్కజొన్న పొలంలో రైతు, కూలీలు

- పంటలను కాపాడుకునేందుకు రైతుల యాతన
- కొనసాగుతున్న వర్షాలతో పెరుగుతున్న ఇబ్బంది

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మూడ్రోజులుగా వర్షాలు కొనసాగుతున్నాయి. మంగళవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. తాడేపల్లి, మంగళగిరి, తాడికొండ, అమరావతి, పెదకూరపాడు, అచ్చంపేట, తెనాలి, ముప్పాళ్ల తదితర మండలాల్లో వర్షం కురిసింది. మండు వేసవిలో ప్రజలకు వర్షాలు ఉపశమనం కల్గిస్తున్నా రైతులకు మాత్రం కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. మొక్కజొన్న నేల రాలి కండెలు కిందపోవడంతో రైతులు తీవ్రంగా

2లో

ప్రత్తిపాడులో మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న పాశం రామారావు, ఈమని అప్పారావు తదితరులు

ఆకాల వర్షాలకు నష్టాలపాలవుతున్న రైతులు

పంటలను పరిశీలించిన రైతు సంఘం నాయకులు

8 లో

వైసిపి అవినీతిపై టిడిపి ఫిర్యాదు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిది

గుంటూరు నగరపాలకసంస్థలో జరుగుతున్న అవకతవకలు, అవినీతిపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు మంగళవారం కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు.గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇంచార్జి నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రస్తుతం నగరంలో అభివృద్ధి కన్నా అవినీతి అధికంగాఉందన్నారు. సాక్షాత్తు అధికార పార్టీ కార్పొరేటర్లే కమిషనర్‌ని కలిసి నగర పరిధిలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించడం దౌర్భాగ్యం అన్నారు. కౌన్సిల్ హాల్ పునర్నిర్మాణంలో ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా, టెండర్లు లేకుండానే పనులు చేశారని ఫిర్యాదుచేశారు. గాంధీ పార్కు పనుల్లో పెద్ద ఎత్తున అక్రమాలుజరిగాయన్నారు. అదేవిధంగా తూర్పు ఎమ్మెల్యే కుమార్తె అధికార కార్యక్రమాల్లో పాల్గొనడంపైఆయన అభ్యంతరంవ్యక్తం చేశారు. టిడిపి నాయకులు దాసరి రాజామాస్టారు, చిట్టాబత్తిన చిట్టిబాబు,యల్లావుల అశోక్, వేములకొండ శ్రీనివాస్, గోళ్ళ ప్రభాకర్, సౌపాటి రత్నం, మహంకాళి నరసింహారావు, బత్తిన శంకర్, పఠాన్ జమీర్, బండ్లమూడి మధుతదితరులుపాల్గొన్నారు.

ఉరుకులు-పరుగులు

(మొదటి పేజీ తరువాయి)

నష్టపోయారు. కోతలకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్నను కోసి రైతులు త్వరగా నూర్పిడిచేసి బస్తాలకు వెత్తుకుని ఇళ్లకు తీసుకు వెళ్లేందుకు నానా తంటాలు పడుతున్నారు. కోయడంలో జాప్యం జరిగిన ప్రాంతాల్లో వర్షం, గాలులకు పంట నేలవాలి కండెలు కింద పడిపోయి తీవ్ర నష్టం జరుగుతోంది. మొక్కజొన్న నూర్పిడి తరువాత కళ్లాల్లోనే ఆరబోసి తేమ శాతం తగ్గిన తరువాత ఇళ్లకు తరలించడం లేదా అయినకాడికి అమ్ముకోవడం రైతుల వంతు అవుతోంది.

మిర్చి తడిసి రంగు మారుతోందని రైతులు వాపోతున్నారు. కళ్లాల్లో పట్టాలు కప్పినా వర్షం వల్ల నీరు నిలిచి పట్టాలలోంచి మిరప, మొక్కజొన్న దెబ్బతింటున్నాయి. పట్టాలపై నీరు చేరడంతో పట్టాలు తీసే సమయంలో కూడావర్షం నీరు ఉత్పత్తులపైపడి నాణ్యత దెబ్బతింటున్నారు. పొలాల్లో వీటిని ఎండబెట్టుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. అచ్చంపేట మండలంలోని కె.వి.పాలెం, రుద్రవరం, కోనూరు,కస్తల,అంబటిపూడి తదితరగ్రామాల్లో కళ్లాలోని మిర్చి తడిసి 400 క్వింటాళ్ల పంటకు నష్టం జరిగినట్టు తెలుస్తోంది. అంబటిపూడిలో పసుపుపంటకు నష్టం వాటిల్లింది. పెదకూరపాడు మండలంలోనూ మిర్చి దెబ్బతింది. మొక్కజొన్నకు తేమ తగిలితే ఉబ్బి రంగు మారే ప్రమాదం ఏర్పడింది. ముప్పాళ్ల మండలంలో భారీవర్షం కురిసింది. పంటలను కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. వర్షానికి మొక్కజొన్న నాణ్యతదెబ్బతినే ప్రమాదం ఏర్పడింది.

తాడేపల్లిలో వర్షం వల్ల పలు కాలనీవాసులకు ఇబ్బంది ఏర్పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. బోటు యార్డు ఎదురుగా పుష్కర కాలనీ ఇళ్లలోకి నీరు చేరింది. సుందరయ్య నగర్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరి అసౌకర్యంగా మారింది. భారీ వర్షానికి పెనుమాకలో పసుపు పంటకు భారీ నష్టం వాటిల్లింది. కళ్లాల్లో ఉన్న పసుపు తడిసిపోయింది. ఎకరానికి రూ.లక్ష నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. తాడేపల్లిలో పసుపు రైతులు రూ.25 లక్షల మేర నష్టపోయారు. మొక్కజొన్న, జొన్న పంటకు కూడా వర్షం తీవ్ర నష్టం కలిగించింది.

ఉక్కు ఉద్యమ భగ్నానికి యత్నం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లటం తగదని అన్నారు. తమతోపాటు సిఐటియు తాడికొండ మండల కార్యదర్శి గాంధీ రామ్మోహన్‌రావు, ఫిరంగిపురం మండల కార్యదర్శి మస్తాన్ వలికి నోటీసులు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ చర్యతో కార్మికుల్లో ఆగ్రహం మరింత పెరుగుతుందని హెచ్చరించారు.

ఫిరంగిపురం:విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం బుధవారం రాస్తారోకోలు చేస్తున్నట్లు పిలుపనిచ్చిన నేపథ్యంలో ఆ కార్యక్రమాలకు వెళ్లవద్దంటూ సిఐటియు ఫిరంగిపురం మండల ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్‌వలికి పొనుగుపాడు మహిళా పోలీసులు నోటీసులు అందజేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కలిసి వస్తామని చెబుతున్న వైసిపి ప్రభుత్వం మరోపక్క పోరాటం పై నిర్బంధం ప్రయోగించడం బిజెపి విధానాలను సమర్థించడమే అని మస్తాన్‌వలి విమర్శించారు.

తాడేపల్లి:33 మంది బలిదానంతో సాధించుకున్న విశాఖ ఉక్కును కాపాడుకోవడానికి పార్టీలకతీతంగా ప్రజలందరూ కదిలిరావాలని సిపిఎం, సిపిఐ, సిఐటియు, ఎఐటియుసి, టిఎన్‌టియుసి నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం తాడేపల్లి సిపిఎం కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి కోట్ల రూపాయలు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ద్వారా డివిడెండ్లు రూపంలో లాభాలు అందాయని తెలిపారు. లాభాల్లో ఉన్న ఆంధ్ర రాష్ట్రానికే తలమానికమైన విశాఖ ఉక్కును కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం దుర్మార్గమైన చర్యన్నారు. 700 రోజులు పైబడి సాగుతున్న ఉక్కు కార్మికుల దీక్షను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కాదని ఇదే విధంగా ముందుకు వెళ్తే ప్రజలతో కలిసి కార్మికవర్గంతగిన గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు. ఆదానీ లాంటి కార్పొరేట్లకు దోచిపెట్టేందుకే బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ మంత్రం జపిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రైవేటీకరణ విధానాలను మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఉక్కు కార్మికుల దృఢ సంకల్పానికి మద్దతుగా బుధవారం ఉదయం 10.30 గంటలకు తాడేపల్లి ఎంఆర్‌ఓ కార్యాలయం ఎదురుగా రాస్తారోకో చేస్తామని అఖిలపక్ష పార్టీలు, ట్రేడ్ యూనియన్లు ప్రకటించాయి. సమావేశంలో నాయకులు బి.వెంకటేశ్వర్లు, కె.కరుణాకరరావు, వి.దుర్గారావు, టి.నాగేశ్వరరావు, డి.దశరథరామిరెడ్డి, ఎస్‌కె బాష, జి.సుంకన్న, ఎ.మురళి, డి.దాసు, కె.కాశయ్య, టి.వెంకటయ్య పాల్గొన్నారు. **నరసరావుపేట:**విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మకం పెట్టడాన్ని నిరసిస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు 800 రోజులకు పైగా చేస్తున్న పోరాటానికి మద్దతుగా సిపిఎం, సిపిఐ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం 9 గంటల నుండి 11 గంటల వరకు నరసరావుపేటలోని గుంటూరు – కర్నూలు జాతీయ రహదారి మార్గంలో వై.జంక్షన్ వద్ద రాస్తారోకో చేస్తున్నట్లు సిపిఎం పట్టణ కార్యదర్శి సిలార్ మసూద్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాంబాబు తెలిపారు. ఈ మేరకు స్థానిక సిపిఐ కార్యాలయంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. రాస్తారోకోలో అన్ని రంగాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

చిన్నారులపై కుక్కలు దాడి

ముగ్గురికి గాయాలు..ఒకరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి- బెల్లంకొండ

మండలంలోని వన్నాయపాలెం గ్రామంలో వీధిలో అడుకుంటున్న ముగ్గురు చిన్నారులను వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. వీరిలో ఒకరికి పరిస్థితి విషమంగా ఉండడంతో సత్తెనపల్లి ప్రభుత్వ హాస్పిటల్ తరలించి అక్కడ నుండి గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన షేక్ నాగూర్ బి (6) , కె. నెహెమియా (7), కె.జసిక (7)లలో జసిక పరిస్థితి విషయగా ఉండడంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గత మూడు రోజుల నుండి

చంద్రాజుపాలెంలో ఇద్దరు పై దాడి చేశాయి. పిచ్చికుక్కల స్వైర విహారంతో భయాందోళనలో వన్నాయపాలెం, చంద్రాజుపాలెం, కందిపాడు గ్రామస్తులు భయం భయంగా గడుపుతున్నారు. గ్రామాలలో నివసిస్తున్న ప్రజానీకం కుక్కల బారి నుండి తమ పిల్లలకు రక్షణ కల్పించాలని అధికారులను వేడుకుంటున్నారు.

ధరల్లేక పసుపు రైతు డీలా

(మొదటి పేజీ తరువాయి)

క్వింటాళ్లే వచ్చింది. ధర రూ.5వేలు మించకపోవడం వల్ల ఆదాయం రూ.1.25 లక్షలు దాటలేదు. దీంతో పెట్టుబడి కూడా దక్కలేదు. ప్రస్తుతం క్వింటాళ్ కనిష్ట ధర రూ.4,500 నుంచి ఉండగా గరిష్ట ధర రూ. 5వేల వరకు ఉంది. కనీస మద్దతు ధర రూ.6850గా ప్రభుత్వం గతేడాది ప్రకటించింది. కనీసం రూ.8 వేలకు కొనుగోలు చేస్తేగాని గిట్టుబాటు కాదని రైతులు చెబుతున్నారు. అయితే ఈ ఏడాది క్వింటాళ్ రూ.ఐదువేలకు మించి కొనడం లేదు.

ఖరీఫ్‌లో పసుపు సాగు చేసిన సమయంలో మాండూస్ తుపాను, అధిక వర్షాల వల్ల దుంపకుళువచ్చి ఎకరాకు 25 శాతం వరకు దిగుబడి తగ్గింది. మరోవైపు కనీసం 5 వేల ఎకరాలు సాగు ఉంటేనే బీమా వస్తుందని లేదంటే బీమా రాదని అధికారులు చెబుతున్నారు. జిల్లా పరిధిలో 3864 ఎకరాల్లోనే సాగు కావడం వల్ల బీమా వర్తింపు చేయడం లేదు.

జిల్లాల పునర్విభజన పసుపు రైతులకు శాపంగా మారింది. ఉమ్మడి జిల్లా ఉంటే కనీసం 10 వేల ఎకరాల్లో సాగయ్యేది. దీంతో అప్పట్లో బీమా సదుపాయం వచ్చేది. జిల్లాల పునర్విభజన వల్ల కొత్తగా ఏర్పడిన గుంటూరు జిల్లాలో కేవలం 3864 ఎకరాల్లోనే సాగు చేశారు. అయినా రైతుల ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుని పసుపు పంటకు బీమావర్తింప చేయాలని ఉద్యాన శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినా ఇంత వరకు సానుకూల స్పందన రాలేదు. పసుపు పంటకు విస్తీర్ణంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి బీమా వర్తింప చేయాలని రైతులు కోరుతున్నారు.

ధరలు పడిపోయినా ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేయడంలేదు. ధరల స్థిరీకరణ నిధి ఉపయోగించడం లేదు. దుగ్గిరాల యార్డులో ఇతర ప్రాంతాల నుంచి కూడా వ్యాపారులు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో దుగ్గిరాల వస్తున్నారు. వీరి వద్ద కూడా క్వింటాళ్ పసుపు గరిష్టంగా రూ.5వేలకు మించి వ్యాపారులు కొనుగోలు చేయడంలేదు. గతేడాది గరిష్ట ధర రూ.6 వేల వరకు వచ్చింది. ఉమ్మడి జిల్లాలో విస్తీర్ణం సమస్య లేకపోవడం వల్ల గతేడాది ఎకరాకు రూ.58 వేల వరకు బీమా సదుపాయం దక్కింది. ఈ ఏడాది జిల్లాల విభజన వల్ల విస్తీర్ణం సమస్య ఏర్పడి బీమా సదుపాయం అందలేదు. అంతర్జాతీయ మార్కెట్‌లో వచ్చిన మార్పుల వల్ల డిమాండ్ తగ్గినట్టు వ్యాపారులు చెబుతున్నారు.

దుగ్గిరాలలో నేడు పసుపు రైతుల రాష్ట్ర సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

బి.సాంబశివరావు మాట్లాడుతూ బుధవారం నిర్వహించే సదస్సుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకర్‌రెడ్డి, కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వేణుగోపాల్‌రావు, ఇతర అనేకమంది రాష్ట్ర నాయకులు హాజరవుతారని, రైతులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జె.బాలరాజు, కార్యదర్శి వై.బ్రహ్మేశ్వరరావు, రైతులు ఎ.సామిరెడ్డి, కె.ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉరి వేసుకుని గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

పట్టణంలోని నిడుబ్రోలు పిబిఎన్ కళాశాల వెనుక రైల్వే ట్రాక్ ప్రక్కన చెట్టుకు ఉరి వేసుకుని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. రైతులు సమాచారం మేరకు అర్బన్ సీఐ బాబి సంఘటన స్థలాన్ని చేరు కున్నారు. వివరాలు తెలియాలసి ఉందని ఎవరికైన వివరాలు తెలిస్తే పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్‌కు తెలపాలని కోరారు.

బాలిక కిడ్నాప్ పై కేసు

ప్రజాశక్తి- తెనాలి

మైనర్ బాలిక కిడ్నాప్ గురైన ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం రూరల్ గ్రామం జగ్గడిగుంటపాలెంకు చెందిన హరినాథ్, అతని ఇంటికి సమీపంలో పదో తరగతి చదువుతున్న బాలికను ప్రేమ పేరిట వేధించేవాడు. దీనిపై ఆగ్రహించిన బాలిక తల్లిదండ్రులు హర్నాద్ తల్లిదండ్రులకు విషయం తెలిపారు. ఈనేపద్యంలో గత నెల 29న బాలిక ఇంటికి వెళ్ళిన హరినాథ్ బాలికను తనతో తీసుకొని వెళ్లిపోయాడు. బాలిక తల్లిదండ్రులు పోలీసులు ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆశ్రమానికి ఎయిర్ కూలర్ వితరణ

ప్రజాశక్తి తెనాలి:స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని మహాత్మా గాంధీ సేవా శాంతి ఆశ్రమానికి పట్టణానికి చెందిన నూరేళ్ల రంగస్థలి రచయిత నేతి పరమేశ్వర శర్మ కుమారుడు నేతి సీతారామరాజు మంగళవారం ఎయిర్ కూలర్ ను అందించారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి మాట్లాడుతూ వేసవిలో వృద్ధులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఎయిర్ కూలర్‌ను అందించినందుకు దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో నేతి విశాలాక్షి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి -తెనాలి

అకాల వర్షాలకు తడిసిన జొన్న, మొక్కజొన్న, తదితర పంటలను మంగళవారం రూరల్ గ్రామం కొలకలూరులో జనసేన నాయకులు పరిశీలించారు. అనంతరం పార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ నివాసంలో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం రకరకాల పేర్లతో ఇంటింటికి వెళుతూ ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తుందికాని, సమస్యలు పట్టించుకోవటంలేదన్నారు. తక్షణమే అధికారులతో పంట నష్టం అంచనా వేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బి.రవికాంత్, జి.కృష్ణమోహన్, టివి రమణరావు, జాకీర్‌హుస్సేన్, డి.మధుబాబు పాల్గొన్నారు.

1998 డిఎస్‌సి అభ్యర్థులకు న్యాయం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మహిళలు, వికలాంగుల అభ్యర్థులు నష్టపోయారన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయినా ఇంకా 2,682 మందికి రాష్ట్ర వ్యాప్తంగా, ఉమ్మడి గుంటూరు జిల్లాలో 559 మందికి పోస్టింగ్‌లు ఇవ్వలేదన్నారు. తక్షణమే వారికి పోస్టింగ్ ఇవ్వకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్ మాట్లాడుతూ అభ్యర్థులు చేస్తున్న ఆందోళన న్యాయ సమ్మతమన్నారు. 98 డిఎస్‌సి అభ్యర్థులకు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ రాజకుమారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నగర అధ్యక్షులు కొండలరావు, అభ్యర్థులు వి.మేరి సుహాషిణి, పి.రమణ, సారిక, విశ్వరూపచారి, రమేష్, చెన్నెం శేఖర్, టి.ఏసుబాబు, వి.జ్యోతిమాల పాల్గొన్నారు.

తెనాలిలో జోరుగా నంబరింగ్ లాటరీ

- ఒక టికిట్ ధరకు మూడంతిలు, నాలుగింతలు అంటూ ప్రచారం
- మ్యాచింగ్ ఒక్కరిద్దరితోనే సరిపెడుతున్నా నిర్వాహకులు
- మోసపోతున్న లాటరీ కొనుగోలు దారులు
- దాడులు చేస్తున్నా ..ఆగని పేకాట, గంజాయి విక్రయాలు

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలో గంజాయి, పేకాట విచ్చలవిడిగా జరుగుతుంటే మరో వైపు లాటరీ వాపారం జోరుగా సాగుతోంది. యువత, సామాన్య ప్రజలు వీటి భారిన పడి వారి జీవితాలను చింధ్రం చేసుకుంటున్నారు. నిర్వాహకులు మాత్రం వారి బలహీనతలే పెట్టుబడిగా మార్చుకోని పైసలు దండుకుంటున్నారు.గతనెలలో ఐతానగర్‌లో పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడటం, తరుచుగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పేకాట శిభిరాలపై పోలీసుల దాడులు ఇందుకు ఉదాహరణగా చెప్పొచ్చు. ఇక లాటరీ విషయానికొస్తే అధికార పార్టీ నాయకుల అజమాయిషీతోనే తెనాలి కేంద్రంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతోంది. ఇలాంటి వాటిని అరికట్టాల్సిన పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

ప్రస్తుం తెనాలి కేంద్రంగా కొనసాగుతున్న నంబర్ల లాటరీ ఓ పెద్ద కుంభకోణం. అధికార పార్టీ ముసుగులో ఎదురులేకుంగడా సాగుతున్న ఈ కుంభకోణానికి ప్రతి రోజు దాదాపు ఐదారు వందల మంది బలికావాల్సిందే. సిక్కిం సూపర్, సిక్కిం డేటా, అరుణాచల లక్ష్మి, వైష్ణవి పేరుతో ప్రతిరోజు నంబరింగ్ లాటరీ ఉంటుంది. అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ కనుసన్నల్లో సాగుతున్నట్లు ఆరోపణలున్న లాటరీ వ్యాపారం తెనాలి నుంచి రాష్ట్ర నలుమూలలకూ విస్తరించింది. పట్టణంలోనే నాలుగైదు ముఖ్య కూడళ్ళలో టిక్కెట్లు విక్రయాలు సాగుతున్నాయి. దీనికి దాదాపు పది మంది టిక్కెట్ల విక్రేతలు కూడా ఉన్నట్లు సమాచారం. ఒకొక్కరు రోజురు కనీసం రూ50 వేల నుంచి రూ.80 వేల ఖరీదైన టిక్కెట్లు విక్రయిస్తుంటారు. ఆన్‌లైన్ పేరిట ప్రారంభమయ్యే టిక్కెట్ల విక్రయం రాష్ట్రవ్యాప్తంగా ఉదయం ఏడు గంటలకే ప్రారంభమౌతుంది. రోజుకు నాలుగు విడతలుగా లాటరీ ఉంటుంది. మధ్యాహ్నం 12.30కు, 1.30కు, సాయంత్రం 6 గంటలకు, రాత్రి ఎనిమిది గంటలకు జరిగే లాటరీకి టిక్కెట్ల విక్రయం ఉంటుంది. రాత్రి ఎనిమిది గంటలకు సంబంధించిన లాటరీ టిక్కెట్ ధర రూ.50కాగా, మిగిలిన మూడు విడతలకు సంబందించిన టిక్కెట్ ధర రూ.70గా ఉంటుంది. వీటన్నింటి ఫలితాలు రాత్రి 8 గంటల తరువాత ప్రకటిస్తారు. ఆరు నెంబర్లు కలిగిన లాటరీ టిక్కెట్‌లో ఫలితాల విడుదల సమయంలో నంబర్లు కలిసేదాన్ని బట్టి బహుమతులుంటాయి. ఆరు నెంబర్ల లాటరీలో ఆరు నెంబరులు కలిస్తే ఒకరేటు, ఐదు నెంబర్లు, నాలుగు నెంబర్లు, మూడు నెంబర్లు, రెండు నెంబర్లు ఇలా నెంబర్లు మ్యాచింగ్ తగ్గే కొద్ది ప్రతిఫలం తగ్గుతుంది. నంబర్ల మ్యాచింగ్‌ను బట్టి టిక్కెట్ ధరకు మూడంతలు, నాలుగంతలు చెల్లిస్తామని విక్రేతలు నమ్మబలుకుతారు. అడపా దడపా చివరి ఒకరిద్దరికి చివరి రెండు నంబర్ల మ్యాచింగ్ మినహా పలితం ఉండదని, పెద్దమొత్తం చెల్లించాల్సిన ప్రైజ్ మాత్రం విక్రయించకుండా మిగిలిపోయిన టిక్కెట్ నంబర్లలో చూపిస్తారని, కొనుగోలుదారులకు ప్రతిరోజూ నిరాశేనని పలువురు వాపోతున్నారు. శ్రీకాకుళం జిల్లాల్లో ఈ లాటరీలో రూ.కోటికి పైగా బహుమతి పొందినా, ఆ మొత్తాన్ని చెల్లించకుండా కొనుగోలు దారును మోసగించినట్లు కూడా ఆరోపణలున్నాయి. లాటరీ నిర్వహణలో పోలీసుల సహకారం కూడా బలంగా ఉన్నట్లు ఆరోపణలున్నాయి. పట్టణంలో 2019లోనే లాటరీ దందా వెలుగు చూసింది. అప్పట్లో కేసు కూడా నమోదు చేసి, లాటరీ దందా మోసపూరితమని పోలీసులు ప్రకటించారు. అయితే దీనిని నియంత్రించటంలో మాత్రం మిన్నకుంటున్నారు.

లాటరీలు విక్రయిస్తున్న దుకాణం

ఆగని గంజాయి విక్రయాలు, పేకాట

రెండు నెలల క్రితం గుడివాడలో కోతముక్క శిబిరంపై రూరల్ పోలీసులు దాడి చేసి,నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. దాదాపు రూ.90వేలు స్వాదీనం చేసుకున్నారు. తేలప్రోలు, నేలపాడు పొలాల్లో, అంగలకుదురు, జాగర్లమూడి నిమ్మతోటల్లో, పట్టణంలోని లాడ్జిల్లో పేకాటలు తరచుగా పట్టుబడుతూనే ఉన్నాయి. గతంలో ఐతానగర్‌లో పట్టణ టూటౌన్ పోలీసులు దాడి చేసి పెద్దమొత్తంలో గంజాయిని స్వాదీనం చేసుకున్నారు. దీనికి ముందు మరో కేసులోనూ గంజాయి విక్రేతలపై టూటౌన్ పోలీసులు కేసులు నమోదు చేశారు. అయితే గంజాయి విక్రయాల్లోనూ పోకడలు తగ్గలేదు. పైగా పోలీసులు విచారణలో విద్యార్థులే లక్ష్యంగా గంజాయి విక్రయిస్తున్నట్లు తేటతెల్లం కావటం మరో విశేషం.

సమాచారం ఇవ్వండి..చర్యలు తీసుకుంటాం

కె.స్రవంతిరాయ్, డిఎస్పీ, తెనాలి

లాటరీ విక్రయాలు, అసాంఘిక కార్యకలాపాలపై ఎలాంటి సమాచారం ఉన్నా మాకు తెలియజేయండి. ఖచ్చితంగా నిఘా పెండతాం. కారణమైన వారిపై చర్యలు తీసుకుంటాం. అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేంది లేదు.

IA నోటీసు

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA : 473/2022 in
OS: 53/2019

Between!-
పెదవల్లి ఆంజనేయులు ...పిటీషనరు
మరియు
తియ్యగూర చైతన్య వగైరాలు .... రెస్పాండెంట్స్
To
తాటిపర్తి నవీన్ కుమార్‌రెడ్డి S/o లేటు అర్జున్‌రెడ్డి
డోర్ నెంబర్ 22/119 రాచమల్లు కన్నయ్య స్ట్రీట్
చౌత్రా సెంటర్ చిలకలూరిపేట ,పల్నాడు జిల్లా

పై నంబరు గల పిటిషనును మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.10-05-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనిఎడల మీ పరోక్షమునందు పిటిషను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది :- 10-05-2023. **ఇట్లు**

రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

IA నోటీసు

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA : 521/2022 in
OS : 47 /2018

Between-
భవనం శ్రీనివాసరెడ్డి ....పిటిషనరు
మరియు
తియ్యగూర కోటేశ్వరమ్మ (died) వగైరాలు
... రెస్పాండెంట్స్
To
తాటిపర్తి నవీన్ కుమార్‌రెడ్డి S/o లేటు అర్జున్ రెడ్డి
డోర్ నెం :22-119, రాజమల్లు కన్నయ్య స్ట్రీట్
చౌత్రాసెంటర్, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా.

పై నంబరు గల షిటీషనును మీ పై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు IA నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.10-05-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేనిఎడల మీ పరోక్షమునందు పిటిషన్ విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది :- 10-05-2023. **ఇట్లు**

రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

IA నోటీసు

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA 522/2022 in
IA 251/ 2018 in
OS 47 / 2018

Between!-
భవనం శ్రీనివాసరెడ్డి ...పిటిషనరు
మరియు
తియ్యగూర కోటేశ్వరమ్మ (died) వగైరాలు
.... రెస్పాండెంట్లు
To
తాటిపర్తి నవీన్ కుమార్‌రెడ్డి S/o లేటు అర్జున్ రెడ్డి.
డోర్ నెం. 22-119, రాచమల్లు కన్నయ్య స్ట్రీట్,
చౌత్రా సెంటర్, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా..

పై నంబరు గల పిటిషనును మీపై దాఖలుచేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 10-05-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనిఎడల మీ పరోక్షమునందు పిటీషను ను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది :- 10-05-2023. **ఇట్లు**

రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం.1047/2023జి1 **ది. 02-05-2023**
నిట్ నెం.10/జే.టి.ఓ./2023-24

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - నగరపాలక సంస్థ సాధారణ నిధుల క్రింద మొత్తము 10 పనులకు ఈ దిగువ ఉదహరించిన తేదీల యందు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు : 10 నెం.లు **అంచనా వ్యయము : రూ.84.47 లక్షలు**
పని నెం.: 01 నుండి 10 లకు :

1. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభతేది : ది.02-05-2023 ఉదయం గం.11.00 ని.ల నుండి
2. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరితేది : ది.05-05-2023 ఉదయం గం.11.00 ని.ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరచుతేది : ది.05-05-2023 మధ్యాహ్నం గం.02.00 ని.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://www.apeprocurement.gov.in చూడగలరు. మొబైల్ నెం. 9849907303

ఇట్లు
సం/- యు.శారదాదేవి, కమీషనర్,
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఒరిజినల్ దస్తావేజు పోయినది

గుంటూరుజిల్లా, పొన్నూరు పట్టణం, భావనగర్ కాలనీ, డోర్ నెం.1-3-24 కు చెందిన కొత్తమాసు మధురమీనాక్షి భర్త : శివకుమార్ అను నాకు సంబంధించిన కాకుమాను మండలం, గరికపాడు గ్రామపంచాయతీ ఏరియాలోని డి.నెం. 245/5, 248/6, 248/7ఎ, 248/2సి సర్వే నెంబర్లులో గల య.1-71 సెంట్లు శేరి మాగాణి భూమికి చెందిన రిజిష్టరు చేయించుకున్న 2297/1998 నెంబరు గల ఒరిజినల్ దస్తావేజును ఫొటోస్టాట్ నిమిత్తం ఏప్రిల్ 20, 2023వ తేదీన మా ఇంటి నుండి బయలుదేరి పొన్నూరు ఐలాండ్ సెంటర్‌కి మోటార్ బైక్‌పై తీసుకెళు తుండగా పై దస్తావేజు కవర్ మార్గమధ్యంలో జారిపోయినది. తర్వాత ఎంత వెదికినా దొరకలేదు. పై ఒరిజినల్ దస్తావేజు వున్న కవర్ ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కి అందజేయగలరు.

ఇట్లు
కొత్తమాసు అనిల్‌కుమార్,
సెల్ : 9866210467

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE::GUNTUR
E.P.No:31/2020 in R.C.C.No: 5/2016

Between:
Shaik Abdul Khareem ....D.H.R
AND
Shaik Habibunnisa ...J.D.R
To,
Shaik Habibunnisa, W/o. Late Ahammad Ali, R/o.Near Nasuru Hotel, Lanchester Road, Sangadigunta, Guntur.

పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్. అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:20-06-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అద్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:20-06-2023

మల్లెల కృష్ణ కిషోర్,
డి.హెచ్.ఆర్ తరపు అద్వకేట్,
గుంటూరు.

వృద్ధుని మృతదేహం

అపార్ట్‌మెంట్ పై నుంచి పడి వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-తెనాలి

అపార్ట్‌మెంట్ పై నుంచి ప్రమాదవశాత్తూ పడి మతి స్థిమితం లేని వృద్ధుడు మృతి చెందిన సంఘటన స్థానిక చెంచుపేట జండా చెట్టు వీధిలో మంగళవారం చోటు చేసుకుంది. వృద్ధుడు బల్ల రామారావు(75) ఆరోగ్యశాఖ విశ్రాంత ఉద్యోగి. మతి స్థిమితం లేదు. మంగళవారం అపార్ట్‌మెంట్ సెల్లార్ నుంచి ప్రమాద వశాత్తూ జారి రోడ్డుపై పడ్డాడు. తీవ్రంగా గాయపడి అక్కడి కక్కడే మృతి చెందాడు.ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S. NO. 1553/2022

Between :
Tangirala Daniel ... Plaintiff
and
Puli Rajaratnam and another...Defendants
Defendant No.2 :
Green Stars Housing and Estates Ltd., Rep. by Director, Gantasala Krishna Rao, S/o Seetharamaiah, R/o D.No.12-7-21, Ganesh Rao Veedhi, Guntur Town, Guntur District.

పై నెంబరు దావాను, వాది ప్రతివాదులపై దాఖలు చేసుకొనగా 2వ ప్రతివాదికి ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనని కారణంగా కోర్టువారు ఈ పబ్లికేషన్‌ను ఆర్డరు చేయుచూ ది.9-5-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు 2వ ప్రతివాది స్వయంగా గానీ, అద్వకేటుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

శిఖా బెనర్జి,
కొటారి శ్రీనివాసరావు,
విజయవాడ **వాది తరపున అద్వకేటు,**
ది.1-5-2023 **పటమట, విజయవాడ.**

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S.No:159/2022

Between:
Chitluri Venkata Satya Narayana Rep.by his GPA Holder Chitturi Satya Narayana .....Plaintiff
AND
M/s. Satya Constructions Rep.by its partners & Others ...Defendants
To,
D-1:M/s. Satya Constructions Rep.by its partners Maddirala Srinivasa Rao, Popuri Satya Narayana, O/o.4-20-23,3 rd floor, Besides Bommidala Kalyana Mandapam, 1 st line Siddardha Nagar, Main Road, Guntur.
D-2: Maddirala Srinivasa Rao,S/o.Ankamma ,Partner, M/s.Satya Constructions, R/o.Flat No: 403, Satyamini, 3/12 th line Brodipet, Guntur, Guntur Dist.
D-3: Popuri Satya Narayana ,S/o.Subbaiah,Partner, M/s.Satya Constructions, R/o. Flat No: 405, Satyanivas Apartments, 2/12 th line Brodipet ,Guntur, Guntur Dist.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:18-05-2023 న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ తరపు అద్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును.లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:18-05-2023

బి.రవీంద్ర కుమార్,
బి.బాలాజీ చక్రవర్తి,
వాది తరపు అద్వకేట్స్,
గుంటూరు. సెల్:9030377917

పంటలను వెంటాడుతున్న వానలు

- కాపాడుకోవడానికి పొలాల్లోనే తంటాలు పడుతున్న రైతులు
- అయినా దెబ్బతింటున్న మిర్చి, మొక్కజొన్న
- ధర తగ్గుదలతో రైతులకు మరింత దిగులు

అచ్చంపేట మండలంలో పంటపై కప్పిన పట్టాలపై చేరిన వర్షపునీరు

ప్రజాశక్తి - అచ్చంపేట

రెండ్రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి అచ్చంపేట మండలంలోని మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం రావడంతో మిర్చి కళ్లాలన్నీ జలమయమయ్యాయి. కె.వి పాలెం, రుద్రవరం, అంబటిపూడి, కోనూరు, కస్తాల గ్రామాల్లో మిర్చి మూడవ కోతలు కోశారు. 400 క్వింటాళ్లకుపైగా మిర్చి పంటను రైతులు కళ్లాల్లో ఉంచారు. వర్షాల నేపథ్యంలో వాటిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. రాత్రి, పగలు అని లేకుండా వర్షం ఎప్పుడంటే అప్పుడు వస్తుండడంతో రైతులు కళ్లాల వద్దే పట్టాలు కప్పి నిరీక్షిస్తున్నారు. ఎండ సమయంలో కాయలను తిరగబోసుకొని మరలా మబ్బులు చేస్తున్నప్పుడు పట్టాలు కప్పుతున్నారు. ఇంత అవస్థ పడుతున్నా కాయ రంగు మారి తాలుకాయలు అవుతున్నాయి. ఈ క్రమంలో వారం రోజులు క్రితం రూ.23 వేలున్న ధర నేడు వర్షాల కారణంగా రూ.14 వేలకు పడిపోయిందని రైతులు వాపోతున్నారు. తాలు కాయలైతే సగం ధరకే అమ్ముకోవాల్సి వస్తుంది ఆందోళనకు గురవుతున్నారు. అమ్మడుపూడి గ్రామంలో పసుపు పంటలను కొంత మంది రైతులు సాగు చేయగా తెలంగాణ రాష్ట్రంలో రూ.7 వేలు పలుకుతున్న ధర, మన రాష్ట్రంలో రూ.4 వేలే ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలో నాలుగు రోజుల నుంచి చిరుజల్లులు పడుతున్నాయి. దీంతో ఆరబోసిన మిర్చి కాయలు దెబ్బతినే అవకాశం ఉంది. కాయ పై మచ్చ రావడం, తాలు కాయలు కావడం, కాయ రంగు మారడం వంటి సమస్యలొస్తున్నాయి. నీరు తగిటిన కాయకు మట్టి అంటడం, తొడేలు ఊడటం వంటివి జరుగుతున్నాయి. పంటను కాపాడుకోవడానికి ప్రతిరోజు పట్టలు వేయటం, తీయటం రైతులకు పెద్ద ప్రయాసగా మారింది. మొక్కజొన్న రైతుల పరిస్థితి కూడా ఇదే. మొక్కజొన్నకు తేమ తగిలితే ఉబ్బి రంగు మారే అవకాశం ఉంది. వర్షం సాకుతో వ్యాపారులు మరింతగా ధరలు తగ్గించే అవకాశం ఉంది.

మాచవరం మండలంలో పట్టాలపై చేరిన నీటిని వెల్లబెట్టుకుంటున్న రైతులు

ప్రజాశక్తి - ముప్పాళ్ల

మండలంలో మంగళవారం భారీ నుంచి అతి భారీ వర్షం కురిసింది. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మొక్కజొన్న రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కళ్లాల్లో ఆరబెట్టినా పంటల వద్ద నీటిని బయటకు వెళ్లబెట్టేందుకు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. టార్పాలిన్ పట్టాలు కప్పినా భారీ వర్షం ధాటికి నీరు పట్టలపై నిలిచి మొక్కజొన్న కల్లాల చుట్టూ చేరి పంటకు నెమ్ము అంటుతోంది. రూ.లక్షల అప్పులు చేసి పండించిన పంటకు బుజ్జు పట్టి రంగు మారే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు.

ప్రజాశక్తి - మాచవరం

అకాల వర్షంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మిర్చి రైతులందరూ మిర్చి కళ్లాలకు పరుగులు తీసి అక్కడే రేయింబవళ్లు కాపలా ఉంటున్నారు. మరో ఐదు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ సమాచారంతో పంటను కాపాడుకోవడం ఎలాగని రైతులు తనమునకలవుతున్నారు.

ఇప్పట్లో వానలు ఆగమని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతులను మరింత కంగారు పెట్టిస్తోంది. తేలకపాటి వర్షం నుంచి ఒక మోస్తరు వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉదయం ఎండ రాత్రి వేళల్లో వర్షం కురుస్తోంది. చేతికొచ్చిన పంటలను అకాల వర్షాలు దెబ్బతీస్తుండగా ఈ వానలు ఇప్పట్లో ఆగవని వాతావరణ శాఖ చెబుతోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో మరో మరో ఐదు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. విదర్భ నుంచి ఉత్తర తమిళనాడు మీదుగా దక్షిణ కర్ణాటక వరకు కొనసాగుతున్న ద్రోణి, దక్షిణ ఛత్తీస్‌ఘఢ్ పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవరించి ఉన్న ఉపరితల ద్రోణి కారణంగా రాగల 24 గంటల్లో కోస్తా, రాయలసీమలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. దక్షిణ కోస్తాలో బుధవారమూ తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఈదురు గాలులు (గంటకు 40-50 కి మీ వేగం తో) ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశం ఉంది. శుక్రవారం తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవంచే అవకాశం ఉంది. ఈదురు గాలులు (గంటకు 30-50 కి మీ వేగంతో) ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశం ఉంది.

కళ్లంలో పంటను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న వైవి ఆంజనేయులు తదితరులు

తడిసిన పంటలను ప్రభుత్వమే కొనాలి

నార్నెపాడులో కళ్లాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికందే సమయంలో అకాల వర్షాలకు తడిసి తీవ్రంగా నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు డిమాండ్ చేశారు. మండలంలోని నార్నెపాడులో వర్షాలకు తడిసిన వరి, మొక్కజొన్న, మిర్చి పంటలను ఆయన మంగళవారం పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడారు. పంట చేతికొచ్చే సమయంలో పంట ధరలు తగ్గాయని, పైగా ఇప్పుడు తడిసిందనే సాకుతో మరింత ధర తగ్గిస్తున్నారని ఆంజనేయులు ఎదుట రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. పత్తిని గులాబి పురుగు దెబ్బతీయడంతో దాని స్థానంలో మొక్కజొన్న వేశామని, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుంటూ సాగు చేయగా ఇప్పుడు దళారులంతా కుమ్మక్కై ధర తగ్గిస్తున్నారని వాపోయారు. అనంతరం వైవి ఆంజనేయులు మాట్లాడుతూ రైతుల పట్ల ప్రభుత్వం తన నిర్లక్ష్యాన్ని విడనాడి ఆదుకోవాలని కోరారు. మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి పంటలను కొనాలన్నారు. పంటలు తడకుండా టిడిపి హయాంలో టార్పాలిన్ పట్టాలను రాయితీపై ఇవ్వగా వైసిపి అధికారంలోకి వచ్చాక వాటిని నిలిపేశారని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని, నష్టాలు, కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోకుంటే ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. పరిశీలనలో టిడిపి మండల అధ్యక్షులు బి.నాగేశ్వరరావు, ఆర్.దేవేంద్రరావు, సర్పంచులు యల్లమంద, చంద్రశేఖర్, జి.నరేంద్ర పాల్గొన్నారు.

రెడీమేడ్ ప్రహరీలకు చిరునామా

రాజధాని ప్రీ కాస్ట్ ప్రొడక్ట్స్

తక్కువ సమయం, తక్కువ ఖర్చుతోనే నాణ్యమైన ప్రహరీలు

ప్రజాశక్తి - నరసరావుపేట

ప్రహరీ నిర్మించాలంటే సిమెంట్, ఇనుము, కాంక్రీట్, ఇసుక, కూలీల ఖర్చులకు తోడు అధిక వ్యయ ప్రయాసలు అధిగమించేందుకు పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట కోటప్పకొండ రోడ్డు ఆర్‌టిఒ కార్యాలయం ఎదురుగా 'రాజధాని ప్రీ కాస్ట్ ప్రొడక్ట్స్'ను నెలకొల్పినట్లు సంస్థ వ్యవస్థాపకులు వడ్లమూడి వంశీ మోహన్‌కృష్ణ, మేనేజింగ్ డైరెక్టర్ వడ్లమూడి రవిచంద్ తెలిపారు. తమవద్ద నాణ్యమైన రెడీమేడ్ ప్రహరీలు తయారు చేస్తున్నట్లు చెప్పారు.

నివాస గృహాలు, వ్యాపార సముదాయాలు చిన్న చిన్న పరిశ్రమల ఏర్పాటు నేపథ్యంలో ఆయా ప్రాంగణాల్లో ఇతరులు, జంతువులు రాకుండా లక్షలు వెచ్చించి ప్రహరీ నిర్మించాల్సిన అవసరం లేకుండా అత్యంత నాణ్యతా ప్రమాణాలతో తాము తయారు చేసిన రెడీమేడ్ ప్రహరీలను ఉపయోగించుకో వచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, ఇతర వ్యాపారులు వారి ఆర్థిక స్తోమతకు తగినట్లుగా వీటిని ఏర్పాటు చేసుకునే వీలుందన్నారు.

రెడీమేడ్ ప్రహరీలు : సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి అత్యాధునిక నాణ్యత ప్రమాణాలతో తయారు చేసిన రెడీమేడ్ పిల్లర్స్, ప్యానల్స్ అమరిక ద్వారా తక్కువ సమయంలో నిర్మించే అవకాశం ఉన్న రెడీమేడ్ ప్రహరీ గోడలు అందుబాటులో వచ్చాయి. ఇవి కాంక్రీట్ పిల్లర్స్, కాంక్రీట్ ప్యానల్స్ అని రెండు రకాలుగా ఉంటాయి. పరిశ్రమలో తయారు చేసిన పిల్లర్స్, ప్యానల్స్‌ను నిర్ణీత సమయంలో నీటితో తడిపి లేదా నీటి సంపుల్లో ఉంచడం ద్వారా నాణ్యమైన మన్నిక గల రెడీమేడ్ ప్రహరీలను వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి.

ఉపయోగాలు : ఇటుకల గోడతో పోలిస్తే

వడ్లమూడి వంశీ మోహన్‌కృష్ణ, రవిచంద్

నిర్మాణ వ్యయం 50-60 శాతం తక్కువగా ఉంటుంది. గోడ పునాది ప్లింత్ భీమ్ అవసరం లేకుండా ఇటుకలతో ప్రహరీ నిర్మాణానికి పట్టె సమయంతో పోలిస్తే 90 శాతం తక్కువతోనే పూర్తి చేయవచ్చు. అధిక గట్టితనం, దీర్ఘకాలిక మన్నిక సాధ్యమవుతుంది. నిర్మాణం, నిర్వహణ ఖర్చు తక్కువ. తయారీ సమయంలోనే వినియోగదారులకు కావాల్సిన మోడల్స్, రంగులు వస్తాయి. అన్ని రకాల వాతావరణ పరిస్థితులు తట్టుకునే సామర్థ్యం రెడీమేడ్ ప్రహరీలకు ఉంటుంది. వర్షాలు, ఇతర సందర్భాల్లో నెమ్ము, చెదలు రావడంగాని, బలమైన గాలులకు కదలటం వంటివి ఉండదు. తక్కువ మంది కార్మికులతో ఎక్కువ పరిమాణంలో గోడలు నిర్మించవచ్చు. ఒక ప్రాంతంలో ఏర్పాటు చేసిన ప్రహరీని అవసరం లేదనుకుంటే పిల్లర్స్‌ను, ప్యానల్స్‌ను విడదీసి మరో ప్రదేశానికి తరలించుకోవచ్చు.

పెరుగుతున్న ఆదరణ : ఇటీవల కాలంలో నూతనంగా నిర్మిస్తున్న నివాస స్థలాలకు వెంచర్లకు, ఫామ్ హౌస్‌లకు, గేటెడ్ కమ్యూనిటీ, కళాశాలలు వంటి వివిధ ప్రదేశాల్లో అధిక పరిమాణంలో ప్రహరీలు కడుతున్నారు. అందువల్ల తక్కువ వ్యయంతో తక్కువ సమయంలో ఆకర్షణీయమైన డిజైన్‌లలో, అబ్బురపరిచే రంగుల్లో తయారవుతున్న రెడీమేడ్ ప్రహరీలకు డిమాండ్ పెరుగుతోంది. వినియోగదారుల అభిరుచికి తగినట్లుగా రాజధాని ప్రీ కాస్ట్ ప్రొడక్ట్స్ వద్ద ప్రహరీలను తయారు చేస్తున్నట్లు వంశీమోహన్‌కృష్ణ వివరించారు.

మాతృమరణాలపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో మాత మరణాలు సంభవించకుండా గర్భిణుల ఆరోగ్యాన్ని ప్రాథమిక దశ నుండే నిరంతరం పర్యవేక్షిస్తూ, మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలక్టరేట్‌లో జిల్లా స్థాయి మాతమరణాల సమీక్షా కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో గత మూడు నెలల్లో పెదపలకలూరు, ఫిరంగిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మరణించిన ఇద్దరు తల్లుల మరణాలపై సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు , బాధితుల బంధువులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకొని, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మాత మరణాల సంఘటనను పూర్తి స్థాయిలో విశ్లేషించి అందుకు గల కారణాలను తెలుసుకొని మరణాలు పునరావతం కాకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై వైద్యాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి సూచనలు అందించాలన్నారు. సమావేశంలో డియం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రావణ్‌బాబు, ఐసీడీఎస్ పీడీ మనోరంజని, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, డిఐఓ డాక్టర్ కె.వి.సుబ్బరాజు, జీజీహెచ్ గైనకాలజిస్టు డా. జయంతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

నూతన నిర్మాణాల కొలతలు పరిశీలిస్తున్న కమిషనర్

బహుళఅంతస్తులు నిబంధనల ప్రకారమే నిర్మించాలి

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిబంధనలకు అనుగుణంగా నిర్మాణం చేయాలని, నిబంధనలు పాటించని వాటికి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ చేయబోమని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ పెద పలకలూరు రోడ్డు, గుజ్జనగుండ్ల ప్రాంతాల్లో ఎన్.ఓ.సి.కి దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి పట్టణ ప్రణాళిక అధికారులకు తదుపరి అనుమతులపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిబందనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పర్యటనలో డిప్యూటీ సిటీ ప్లానర్ మూర్తి, ఏ.సి.పి. బాబురావు, టి.పి.ఎస్.లు గోవర్ధన్, హదయ రాజు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

లాలాపేట పోలీసుస్టేషన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు లాల పేట పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్ కేసులపై దృష్టి సారించి, ఇతర ముఖ్యమైన కేసు ఫైల్స్ ను విశ్లేషించి త్వరితగతిన పెండింగ్ కేసుల దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేసేందుకు వచ్చే ఫిర్యాదులుదారులతో మర్యాదగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని న్యాయం చేయాలని అధికారులను కోరారు. వివిధ కేసుల వివరాలను సి ఐ సుబ్బారావుని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవలసినదిగా పోలీసు స్టేషన్ సిఐకి ఆదేశాలు జారీ చేశారు. రాత్రి సమయంలో నైట్ డ్యూటీ నిర్వహిసున్న సిబ్బంది ఖచ్చితంగా ఫింగర్ ప్రింట్ డివైస్ పరికరాన్ని ఉపయోగించి రాత్రి సమయంలో అనుమానాస్పద సంచరించే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి సమయంలో రక్షక వాహనాలతో పెట్రోలింగ్ , నైట్ బీట్ డ్యూటీ చేస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి సమయంలో నైట్ డ్యూటీ నిర్వహిసున్న సిబ్బంది కి బ్రీఫింగ్ చేసి, రాత్రి సమయంలో నిర్వహించే విధులు నైట్ డ్యూటీ చూస్తున్న సిబ్బంది కి తెలియ చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో అధికారులతో కలిసి విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని పోలీస్ స్టేషన్ సిఐని ఆదేశించారు. ఎఎస్‌పి ఎన్.షెల్కే,స్పెషల్ బ్రాంచి సిఐ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విచారణ పేరుతో కౌలు చెల్లింపులో జాప్యం

చంద్ర బాబుకు అమరావతి జెఎసి నాయకుల విజ్ఞప్తి

ప్రజాశక్తి - తుళ్లూరు

విచారణ పేరుతో కౌలు చెల్లించకుండా ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోందని రాజధాని దళిత జెఎసి నాయకులు,అసైన్డ్ రైతు పులి చిన్నా టిడిపి నాయకులు,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దష్టికి తీసుకెళ్ళారు. మంగళవారం హైదరాబాద్ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న చంద్రబాబును చిన్నాతోపాటు కొంతమంది రైతులు కలిసి కౌలు విషయం ప్రస్తావించారు.రాజధాని నిర్మాణాన్ని నిలిపివేసి దళితుల ఉపాధి అవకాశాలకు వైసిపి ప్రభుత్వం గండి కొట్టిందని,వ్యవసాయ పనులు లేక దళితులు, పేదలు వలసలు పోతున్నారని చెప్పారు.కౌలు చెల్లించేలా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని చంద్రబాబును అభ్యర్థించారు.

అభివృద్ధి పనులకు గ్రహణం

కొలకలూరు ఎస్సీ కాలనీలో ఏళ్లతరబడి వెక్కిరింతగా నిలుస్తున్న శిలాఫలకాలు

ఎంపిటిసి రాజీనామా అస్త్రాన్ని సైతం పట్టించుకోని ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-తెనాలి:

గ్రామంలో అభివృద్ధి పనుల జాడే లేదు. ఆర్భాటంగా వేసిన శిలాఫలకాలు వెక్కిరింపుగా ఉన్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు రాజీనామాకు అల్టిమేటం ఇచ్చినా ఏమాత్రం పరిస్థితిలో మార్పులేదు. ఈ దుస్థితి కేవలం ఎస్సీ కాలనీకే పరిమితమైందంటే అతిశయోక్తి కాదేమో. నియోజకవర్గంలో అధికారులు, ప్రజాప్రతినిధుల నిరాదరణకు గురౌతున్న అతి పెద్ద గ్రామం కొలకలూరులో అడుగు మందుకు పడని అభివృద్ధి పనులు, శంకుస్థాపనలకే పరిమితమైన శిలాఫలకాల వివరాలిలా ఉన్నాయి.

కొలకలూరులో ఎమ్మెల్యే తొలి అభివృద్ధి శిలాఫలకం

నాలుగేళ్ళగా నిర్మాణానికి నోచుకోని రోడ్డు

తెనాలి నియోజకవర్గంలో అతి పెద్ద గ్రామం కొలకలూరు. దాదాపు 20వేల జనాభా, 13వేల మంది ఓటర్లు ఉన్న గ్రామంలో నలుగురు ఎంపిటిసిలున్నారు. వారిలో ఒకరు మండల పరిషత్ ఉపాధ్యక్షులు కూడా. పైగా నలుగురూ అధికార పార్టీకి చెందినవారే. ఇంకేముంది...అభివృద్ధి పరుగులు పెడుతుందనుకుంటే పొరపాటే. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి వేసిన శిలాఫలకాలు వెక్కిరింతగా ఉన్నాయి. నెలకాదు..రెండు నెలలు కాదు..ఏడాది కాదు...దాదాపు మూడేళ్ళకుపైగా ఇదే పరిస్థితి. గ్రామంతో పాటు మరి కొన్ని గ్రామాల్లో శంఖుస్థాపనలు చేసిన రోడ్లు లక్షణంగా పూర్తయ్యాయి. కాని కొలకలూరు ఎస్సీ కాలనీలో మాత్రం ఎలాంటి మార్పు లేదు. శాసనసభ్యులుగా అన్నాబత్తుని శివకుమార్ గెలుపొందిన తొలినాళ్ళలో గ్రామంతో తొలి అభివృద్ధి కార్యక్రమానికి నాంది పలికారు. తాళ్లూరి, అత్యాల వారి నివాసాల ముందుగా సమాధుల తోట రోడ్డు నుంచి మెయిన్‌రోడ్డుకు అనుసంధానంగా సిసి రోడ్డు నిర్మాణానికి రూ.40లక్షలు మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాది హామీ పథకం నిధులతో 2020 జనవరి 11న శంఖుస్థాపన చేశారు. వాస్తవానికి కనీసం ప్రజలు నడిచే పిరిస్థితి లేని రోడ్డు ఇది. వర్షం పడితే మోకాటి లోతులో నీళ్ల నిలుస్థాయి. దీంతో ప్రాధాన్యతా క్రమంలో శంఖుస్థాపన చేసి మూడేళ్ళు దాటిపోయినా నిర్మాణం ప్రారంభమే కాలేదు. విధిలేని పరిస్థితిలో నడక కోసం స్థానికులు డస్ట్, చిన్ని ముక్క పోయించుకున్నారు. అలాగే కొలకలూరు గ్రామ ప్రధాన కూడలి నుంచి ఎస్సీ కాలనీకి వెళ్లే అనుమర్లపూడి డొంక రోడ్డు నిర్మాణానికి రూ.30లక్షల అంచనాతో 2021 అక్టోబర్ నాలుగున శంఖుస్థాపన చేశారు. ఈ రోడ్డులో శేకూరు, సుద్దపల్లి క్వారీల నుంచి గ్రావెల్ తరలించే వాహనాలు, కొలకలూరు జగనన్న కాలనీకి మెటీరియల్ తరలించే టిప్పర్లు, లారీలు, ట్రాక్టర్లు ప్రయాణిస్తుంటాయి. కాలనీకి వెళ్ళాలంటే ప్రధానమైన రోడ్డు ఇదే. భారీ వాహనాల రాకపోకలతో రోడ్డులో పెద్దపెద్ద గోతులు పడి ప్రమాదకరంగా ఉంది. రోడ్డు ప్రమాధభరితంగా ఉన్న పరిస్థితుల్లో నిర్మాణానికి ఎమ్మెల్యే శంఖుస్తాపన చేశారు. ఇప్పటికీ రోడ్డు నిర్మాణానికి నోచుకోలేదు. ఇవి రెండు మచ్చుకు మాత్రమే. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పనులు గ్రామంలో శంఖస్థాపన శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. శాసనసభ్యులు గ్రామాభివృద్ధిపై తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారన్న విమర్శలున్నాయి. వివక్షపూరితమైన ఎమ్మెల్యే దోరణి సర్వత్రా చర్చనీయాంశమైంది.

ఎంపిటిసి రాజీనామా అల్టిమేటంపై కూడా స్పందన కరువే

నియోజకవర్గ అబివృద్ధి పనుల్లో కొలకలూరు గ్రామం మాత్రమే వివక్షకు గురౌతున్న వైనంపై మండల పరిషత్ సమావేశాల్లో గ్రామ రెండవ సెగ్మెంట్ ఎంపిటికి కాలిశెట్టి ఫణికుమార్ పలుమార్లు నిలదీశారు. కొలకలూరుతో పాటు ఇతర గ్రామల్లో శంఖుస్థాపనలు చేసిన అభివృద్ధి పనులు పూర్తి చేసినా, కొలకలూరు శంఖుస్థాపనకే పరిమితం కావటంపై నిరసన వ్యక్తం చేశారు. కూడా, దీనిపై అధికారులు అదిగో ఇదిగో అంటూ సర్దుబాటు చేస్తూ కాలం వెళ్ళదీశారు. ఈపిరిస్థితిని అదిగమించి ఫిబ్రవరి ఐదున జరిగిన మండల పరిషత్ సమావేశంలో ఫణికుమార్ రాజీనామా అస్త్రాన్ని సంధించారు. గ్రామంలో అభివృద్ధి పనులు మార్చి నెలాఖరులోగా ప్రారంభం కాకుంటే ఎంపిటిసి సభ్యునిగా రాజీనామా చేస్తానంటూ అల్టిమేటం ఇచ్చారు. ముందుగానే జెడ్పీ సిఈవోకు రాసిన రాజీనామా పత్రాన్ని కూడా సమావేశంలో అందించారు. అయినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు.

మేడే స్ఫూర్తితో ఆశాల పోరాటం

ప్రజాశక్తి -మేడికొండూరు

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే స్ఫూర్తితో ఆశ వర్కర్లు తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై. నేతాజీ పిలుపునిచ్చారు. మేడికొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జరిగిన ఆశా వర్కర్స్ విస్తృసమావేశంలో ఆయన మంగళవారం ప్రసంగించారు. ఆశా వర్కర్లకు అధికార పూర్వకంగా సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రభుత్వ పథకాల కొనసాగింపు, రిటైర్మెంట్ వయస్సు పెంపు తదితర సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యల పరిష్కారానికి పోరాటం ఒక్కటే మార్గమని ఆయన అన్నారు. గతంలో ఏ గుర్తింపు లేని స్థితి నుండి ఆశా వర్కర్లు పోరాటాల ద్వారా యూనిఫారం, రూ.10వేలు బ్యాంకు నుండి జీతాలు తదితర సౌకర్యాలు సాధించుకోగలిగారని అన్నారు. నాయకులు బొట్ల రామకృష్ణ మాట్లాడుతు హక్కులు పోరాడి సాధించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆశావర్కర్స్ యూనియన్ పిహెచ్‌సి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా టి తాన్య, ఎం ఆశీర్వాదం 12మందితో కమిటీ ఎన్నుకున్నారు.

ప్రజాశ క్తి-కొల్లిపర : ఆశా కార్యకర్తలు ఐకమత్యంతో పోరాడితేనే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని సిఐటియు జిల్లా నాయకులు ములక శివసాంబిరెడ్డి అన్నారు మేడే వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎం జయప్రద సిఐటియు జెండాను ఆవిష్కరించారు కార్యక్రమంలో సిద్ధిల రత్నకుమారి విజయ కుమారి శకుంతల శేషారత్నం శివలీల తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

విస్తరణ కోసం మరోసారి వినతి

ప్రజాశక్తి- బాపట్ల : గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు పొడిగింపు పనులకు వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలాని పర్చూరు పెదనందిపాడు మండలాల రైతు సంఘాల ఐక్యవేదిక నాయకులు ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు తో కలిసి బాపట్ల జిల్లా కలెక్టర్ మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను, బాపట్ల జిల్లా పర్చూరు తోసహా 5 మండలాలకు చెందిన 52 గ్రామాల్లో లక్ష మంది రైతులు, 80 వేల ఎకరాల సాగు, తాగు నీటి అవసరాల కొరకు గత ఎనిమి దిన్నర దశాబ్దాలుగా గుంటూరు ఛానెల్ ను పర్చూరు వరకు పొడిగించాలని పోరాడుతునేఉన్నారు. ఈ ప్రాంతం నిత్యం కరువు, వరదలకు గురౌతూ రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరుస్తోంది. ఈ ప్రాంతం పూర్తిగా వర్షాధారంపై ఆధారపడి రైతులు పంటలు పండిస్తారు. సాగునీరు త్రాగునీటి కోసం గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు పొడిగిస్తామని జగన్మోహనరెడ్డి పాదయాత్ర సందర్భంగా రైతులు కలిసి వినతిపత్రం సమర్పించారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అనేక సార్లు గుంటూరు ఛానల్ పొడిగింపు పై అనేక అర్జీలు అందజేయడం జరిగింది. రైతులు పోరాటాలు చేశారు. ముఖ్యమంత్రి స్పందించి హామీ ఇచ్చారు. ప్రభుత్వము ఇప్పటికే గ్రామాలలో గ్రామసభలు నిర్విహించి నోటిఫికేషన్ ఇచ్చారు. ఆర్.డి.ఒ స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించారు. బడ్జెట్లో గుంటూరు చానల్ కు నిధులు కేటాయించకపోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరుతూ రైతులు వినతిపత్రం సమర్పించారని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో పెదనందిపాడు, పర్చూరు మండలాల రైతు సంఘాల ఐక్యవేదిక నాయకులు రమేష్ బాబు, కుర్ర రాంబాబు పాల్గొన్నారు.

పంటలను ప్రభుత్వమే కొనాలి : సిపిఎం

ప్రజాశక్తి - పెదకూరపాడు

మిర్చిని రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు నష్టపోయిన మిర్చి రైతులకు ఎకరాకు రూ.50 వేలు చొప్పున పరిహారం ఇవ్వాలని, మొక్కజొన్న రైతులకు రూ.10 వేలు ఇవ్వాలని కోరారు. తడిచిన మిర్చి పంటను నాణ్యతతో సంబంధం లేకుండా క్వింటాళ్ రూ.25 వేలకు, మొక్కజొన్నను రూ.2500కు కొనాలని డిమాండ్ చేశారు.

డీఎస్పీకి శుభాకాంక్షలు చెబుతున్న సిఐలు, సిబ్బంది

సమస్యాత్మక గ్రామాల్లో శాంతి కమిటీలు : డీఎస్పీ

ప్రజాశక్తి - మాచర్ల

డివిజన్ పరిధిలో చాలా సమస్యాత్మక గ్రామాలున్నాయని గురజాల డీఎస్పీ పల్లంరాజు అన్నారు. డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆయన మంగళవారం మాచర్ల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఇక్కడి అధికారులతో సమావేశం అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని గురజాల, మాచర్ల నియోజకవర్గాల్లోని చాలా గ్రామాలు అత్యంత సమస్యాత్మకమైనవని, ఆయా గ్రామాల్లో శాంతి కమిటీలు ఏర్పాటు చేసి శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని చెప్పారు. ప్రజాప్రతినిధులందరితోనూ చర్చించి వారి సహకారమూ తీసుకుంటామని చెప్పారు. ఆయన వెంట అర్బన్, రూరల్ సిఐలు బాలకృష్ణ, సమీముల్ల ఉన్నారు.

పోలీసుల ఫిర్యాదును ఇస్తున్న టిడిపి నాయకులు

వైసిపి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి - పెదకూరపాడు

మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌పై అసభ్య పదజాలంతో దూషించిన వైసిపి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సోము తిరుపతిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫిర్యాదును పెదకూరపాడు పోలీసులకు మంగళవారం ఇచ్చారు. ఫిర్యాదు చేసిన వారిలో టిడిపి మండల అధ్యక్షులు ఎ.రమేష్, వి.అప్పారావు, బి.రామగోపాలరావు, జి.లీలావతి, షేక్ ముంతాజ్ ఉన్నారు.

పుట్టినరోజు సందర్భంగా పిహెచ్‌సికి వితరణ

ప్రజాశక్తి - మాచవరం

మండల కేంద్రమైన మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్టీల్‌స్టాండ్ కుర్చీలను గ్రామానికి చెందిన ఆరేటి కృష్ణ కుమారుడు సంతోష్ మంగళవారం అందించారు. ఆస్పత్రికి వచ్చిన గర్భిణులు కూర్చోవడానికి సరైన సదుపాయాలు లేకపోవడాన్ని గమనించిన ఆయన తన కుమారుడు శ్యామ్ వేదాంతం పుట్టినరోజు సందర్భంగా రూ.10 వేలతో వీటిని సమకూర్చారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం విస్తరణాధికారి డి.పట్టాభి, స్టాఫ్ నర్స్ శాంతారెడ్డి ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

ఎర్రజెండావిష్కరణ అనంతరం నినాదాలు చేస్తున్న కార్మికులు, నాయకులు

భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో మేడే

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మే డే వారోత్సవాల్లో భాగంగా స్థానిక 12వ వార్డు పిల్లి అంకమ్మ చౌక్ వద్ద జెండాను భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్.బాబు మంగళవారం ఆవిష్కరించారు. సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించేలా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత మూడేళ్లుగా ఉపాధి కరువై కుటుంబాలు గడవక కొంతమంది కార్మికులు ఆత్మహత్య చేసుకోగా, పనిచేస్తూ ప్రమాదాల బారినపడిన అనేక మంది కార్మికులు చనిపోయారని చెప్పారు. వీరి కుటుంబాలకు కనీసం మట్టి ఖర్చులనైనా ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. గతంలో ఉన్న సదుపాయాలనూ ప్రస్తుత ప్రభుత్వం తొలగించిందని విమర్శించారు. వాటిని పునరుద్ధరించాలని, 60 ఏళ్లు నిండిన కార్మికులకు రూ.5 వేలు పింఛను ఇవ్వాలని, ఇల్లు నిర్మించుకునే వారికి రుణాలు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం దారిమళ్లించిన సంక్షేమ బోర్డు నిధులను కార్మికుల నిధికి జమ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్.ప్రభాకర్, ఎస్.రాయప్ప, ఎస్.కృపారావు, ఎస్.బాబు, రాజ్‌కుమార్, ఎస్.వీరబాబు, చక్రధర్, చిన్న భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

నరసరావుపేటలో కోడెల శివప్రసాదరావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు

కోడెల శివప్రసాదరావుకు టిడిపి శ్రేణుల నివాళి



సత్తెనపల్లిలో కోడెల చిత్రపటానికి పూలమాలలేసిన అనంతరం మాట్లాడుతున్న వైవి ఆంజనేయులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అభివృద్ధికి మారుపేరు కోడెల శివప్రసాదరావు అని నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం కోడెల శివప్రసాదరావు 75వ జయంతి సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో కోడెల చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువ నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ వై.రామస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.శ్రీనివాసరావు, ఆ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నరసరావుపేటలో నివాళి

ప్రజాశక్తి - నరసరావుపేట

ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చిన డాక్టర్ కోడెల శివప్రసాదరావు రాష్ట్ర రాజకీయాల్లోనే చక్రం తిప్పారని, అయితే వైసిపి వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. కోడెల శివప్రసాదరావు 75వ జయంతిని పట్టణంలోని జమిందార్ ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించారు. కోడెల శివప్రసాదరావు చిత్రపటంతోపాటు ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం అరవిందబాబు మాట్లాడుతూ డాక్టర్ కోడెల శివప్రసాదరావు మంచి మనసున్న డాక్టర్ అని, పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించారని చెప్పారు. మంత్రిగా తనకు కేటాయించిన మంత్రిత్వ శాఖల్లో నూతన సంస్కరణలు అమలు చేసి ఆ శాఖలకే వన్నె తెచ్చారన్నారు. కార్యక్రమంలో టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఎన్.ప్రకాష్, డాక్టర్ ఎనిగండ్ల మధుసూదన్‌రావు, డాక్టర్ పి.సూర్యనారాయణరావు, డాక్టర్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌తో సమావేశమైన అధికారులు

ఆటో నగర్ ఏర్పాటుకు కసరత్తు

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఆటోనగర్ ఏర్పాటుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎపిఐఐసి మేనేజర్ గోపికృష్ణ, ఆర్‌డిఒ శేషిరెడ్డి, తహశీల్దార్ రమణ నాయక్ నరసరావుపేట మోటార్ వెహికల్ వర్క్‌డ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సర్వీసెస్ సొసైటీతో మంగళవారం చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌ను కలిసి కేసానుపల్లి వద్ద 37.53 ఎకరాలు గుర్తించామని ప్రతిపాదనలను వివరించారు. ఆటోనగర్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని వారికి కలెక్టర్ సూచించారు.

విద్యార్థులకు ఉచిత మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్, ఎపిఆర్‌జెసి అభ్యర్థులకు కొద్దిరోజులుగా ఉచిత శిక్షణ ఇస్తున్న విషయం తెలిసిందే. వీరికి ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు, లయోలా విద్యా సంస్థల వారు ఉచితంగా సమకూర్చిన మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రముఖవైద్యులు డాక్టర్ ఉన్నం మల్లికార్జునరావు, బుర్రి వెంగల్‌రెడ్డి, కౌన్సిలర్ కిరణ్, ఇమ్మానియేలు ద్వారా అందించారు. డాక్టర్ మల్లికార్జునరావు మాట్లాడుతూ శిక్షణను, మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి, నాయకులు షేక్ జమాల్, షేక్ ఖాసీంపీరా, కె.రామకృష్ణ, కె.మల్లికార్జునరావు, డి.శ్రీనివాసరావు, ఎం.వి.సాంబశివరావు, షేక్.బాజి, సాయిబాబా పాల్గొన్నారు.

టిడిపి శ్రేణులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ

ప్రజాశక్తి -నరసరావుపేట

నియోజకవర్గంలో టిడిపి శ్రేణులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు మన్నవ మోహన్‌కృష్ణ పాల్గొనగా పట్టణ అధ్యక్షులు కడియాల రమేష్ అధ్యక్షత వహించారు. ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్‌పై రాజశేఖర్ శిక్షణిచ్చారు. టిడిపి యాప్‌లోని అంశాలపై మరాళ్ల అప్పారావు, రవి వివరించారు. అనంతరం ఆర్టీఎస్ గురించి కుమ్మెత కోటిరెడ్డి మాట్లాడారు. అనంతరం మన్నవ మోహన్‌కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కేడర్ సిద్ధంగా ఉండాలని, పార్టీ విజయంలో కీలకపాత్ర పోషించే ప్రతి అంశాన్ని అందిపుచ్చుకోవాలని చెప్పారు. జగన్ మోహన్‌రెడ్డి పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి చేయడానికి కష్టపడి పని చేయాలన్నారు. అరవిందబాబు మాట్లాడుతూ వైసిపి అరాచకాలపై రాష్ట్ర ప్రజలాందరూ తిరుగుబాటు చేస్తున్నారని, ఎమ్మెల్యేలకు, మంత్రులకు ప్రజలు చెప్పులతో సమాధానం చెబుతున్నారని ఎద్దేవా చేశారు. 2024 ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు జి.కోటేశ్వరరావు, ఎన్.రాము, దారు నాయక్, వి.నాగేశ్వరరావు, జి.జనార్ధన్‌బాబు, కె.కిరణ్, షరీఫ్, మీరవాలి, జాహ్నవి, లక్ష్మీ పాల్గొన్నారు.

తెనాలిలో మాట్లాడుతున్న బాబు ప్రసాద్

మంగళగిరి మాట్లాడుతున్న కళాకారులు

కృష్ణాయపాలెం జెండావిష్కరణలో మాట్లాడుతున్న నాయకులు

ఘనంగా కార్మిక సంఘాల మేడే ఉత్సవాలు

ప్రజాశక్తి- తెనాలి:కార్మిక సంఘాల మేడే ఉత్సవాలు కొనసాగిస్తున్నాయి. సిఐటియు ఆధ్వర్యంలో తాపీ వర్కర్స్ యూనియన్, రాడ్ బెండింగ్ అండ్ సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలో పలుచోట్ల సిఐటియు జెండాలు ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి కె బాబు ప్రసాద్ మాట్లాడుతూ కార్మికుల ఐక్యతకు చిహ్నంగా మేడే వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు. కార్మికుల ఐక్య పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్ హుస్సేన్ వలి, మంగళగిరి వెంకటేశ్వర్లు, ఎన్ రాజలక్ష్మి ,ఆర్ వెంకటేశ్వర్లు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

మంగళగిరి: కళాకారులు కళారూపాల ద్వారా సమాజాన్ని చైతన్య పరచొచ్చని పలువురు కళాకారులన్నారు. సోమవారం రాత్రి మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువులో గల సింహాద్రి శివారెడ్డి భవనంలో కళాకారులు చేత వివిధ కళారూపాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మే డే జరగకముందు ఎనిమిది గంటల పని దినం కావాలని అనేక ఆందోళన ద్వారా పోరాటాలను చేయడం జరిగిందని అన్నారు. అదే సందర్భంగా కళారూపాల ద్వారా పోరాటంలోకి కార్మికులను తీసుకొచ్చేందుకు కళాకారులు కృషి చేశారని అన్నారు. దాని ఫలితమే ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకోవడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కళాకారులు తమ కళారూపాల ద్వారా కార్మికులను, రైతులను చైతన్యవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఎస్ చెంగయ్యా, ఎయిమ్స్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షులు కే బుజ్జి బాబు, యూనియన్ నాయకులు పి సాంబశివరావు, కళాకారులు ఎస్ భూపతి, ఏ తాతారావు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి రూరల్ :మేడే వారోత్సవాలలో భాగంగా మండలంలోని ఎర్రబాలెం కృష్ణాయ పాలెం గ్రామాలలో జెండా ఆవిష్కరణలను మంగళవారం నిర్వహించారు. ఎర్రబాలెం సుందరయ్య నగర్ శ్రామికవాడలో సిఐటియు పతాకాన్ని సిఐటియు నాయకురాలు టి ఆదిలక్ష్మి, ఎర్రబాలెం మెయిన్ సెంటర్లో సిపిఎం పతాకాన్ని పార్టీ కార్యదర్శి అత్తలూరి వీర వెంకయ్య, పంచాయతీ కార్యాలయం వద్ద సిఐటియు పతాకాన్ని టి బాబు, కృష్ణాయపాలెంలో సిపిఎం పతాకాన్ని ఎం రవిలు ఆవిష్కరించారు. ఎర్రబాలెంలో ఐదు సెంటర్లలో జెండాలను ఆవిష్కరించారు. పతాక ఆవిష్కరణల సందర్భంగా సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు ఎస్ రామరాజు, రిటైర్డ్ ఎంపీడీవో ఆదినారాయణ లు మాట్లాడుతూ మేడే ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎల్ రాధిక సిఐటియు నాయకులు ఓ రామారావు, కె. కోటేశ్వరి, మల్లేశ్వరి శ్రీలక్ష్మి, అంకమ్మరావు సాంబశివరావు, రోశయ్య, శ్రీను, దివ్య, మేరీ, కరీముల్లా, నాగేశ్వరరావు, ఈ.ఆరోను, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నిడమర్రు శాఖల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు నిర్వహించారు. నిడమర్రు గిరిజన కాలనీలో గైరుబోయిన నాగేశ్వరరావు, రావి చెట్టు సెంటర్ వద్ద కట్టెపోగు ప్రకాష్‌రావు లు పతాకావిష్కరణలు నిర్వహించారు. . అనంతరం నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో సిపిఎం పార్టీ రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల పెద్ద ఎత్తున ఆందోళన చేసి దెబ్బలు తిని జైలు కు వెళ్లి, ప్రాణాలు అర్పించి ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించడం జరిగిందని చెప్పారు . వారి స్ఫూర్తితో మేడేను జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం భాగ్యరాజ్ , రెండో శాఖ కార్యదర్శి జి నాగేశ్వరరావు, కే ప్రకాష్ రావు, ఎం అంకమ్మరావు, కే వీరయ్య, ఈ అరుణ్ , ఎం కోటేశ్వరరావు, కే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తుళ్లూరు:మే డే వారోత్సవాలను పురస్కరించుకొని రాజధాని గ్రామమైన వెంకటపాలెంలో మంగళవారం సిపిఎం పతాకాన్ని శాఖ కార్యదర్శి పోట్లూరి వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి మాట్లాడుతూ, ఎర్రజెండా అండతో వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు.ఎర్రజెండా పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలుస్తుందని అన్నారు.రాజధాని ప్రాంతంలో నిరంతరం ప్రజా సమస్యలపై సిపిఎం పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఎం నాగరాజు నాయకులు పోట్లూరి కలెయ్య,చేవూరి కష్ణారావు,శివకుమారి, కొండలు,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ కార్మికుల పండుగ దినమైన మేడేను ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (సిఐటియు) యూనియన్ ఆఫీసు బిల్డింగ్ పైన సిఐటియు నగర అధ్యక్షులు బి.సత్యనారాయణ జండా ఆవిష్కరణ చేశారు. యూనియన్ ఎలక్ట్రికల్ వర్క్స్ రేట్ల వివరాల బుక్ లెట్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సీతారామయ్య అధ్యక్షతన కార్యక్రమానికి సెక్రటరీ బోసు, వైస్ ప్రెసిడెంట్ భాను ప్రసాద్,జాయింట్ సెక్రటరీ నాగేశ్వరావు, కోశాధికారి నారాయణ, శ్రీనివాసరావు , ఆర్ రాము , శ్యామ్, స్వామి, రాజేంద్రప్రసాద్ , రాజేంద్ర ప్రసాద్ , పలకలూరు శివయ్య , ఏ. కష్ణ ,శ్రీను, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

యర్రబాలెం

నిడమర్రు

వెంకటపాలెం

గుంటూరు

నల్లపాడు

నల్లపాడు ఎస్సీ కాలనీలో మేడే వారోత్సవాల్లో భాగంగా సిఐటియు జెండాను యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు గుంటూరు పవన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి. లక్ష్మణరావు, నగర పశ్చిమ కమిటీ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, అధ్యక్షులు బి.సత్యన్నారాయణ, నాయకులు ఆది నికల్సన్, లూథర్ పాల్, తదితరులు ఉపన్యాసించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర బిజెపి ప్రభుత్వ హరిస్తుందన్నారు. భవన నిర్మాణ సంక్షేమ చట్టానికి రాష్ట్ర ప్రభుత్వం తూటపొడుస్తుందన్నారు.

ఆస్పత్రిపాలౌతున్న రాజధాని పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి - తుళ్లూరు:రాజధాని గ్రామాల్లో విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికులు అనారోగ్యం బారిన పడుతున్నారని,సిఆర్‌డిఎ సూపర్ వైజర్‌ల నిర్వాకం వల్ల కార్మికులు హాస్పటల్ పాల వుతున్నారని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం రాజధాని గ్రామం తుళ్లూరులో ఆయన మాట్లాడుతూ కార్మికులపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా సొంత ఊరిలో పనిచేయనివ్వకుండా కార్మికులను వేరే గ్రామాలకు పంపిస్తూ సూపర్ వైజర్‌లు వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. మంగళవారం తుళ్లూరు డంపింగ్ యార్డ్‌లోని చెత్తలో ఉన్న ప్లాస్టిక్ బాటిల్స్,పేపర్లు వేరు చేస్తూ ముగ్గురు కార్మికులు తీవ్ర అనారోగ్యంకు గురై వాంతులు అవడంతో తుళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారని చెప్పారు. తుళ్లూరు పనికి వచ్చిన కార్మికులలో దొండపాడు కార్మికుడు వీరాస్వామి, నెక్కల్లు కార్మికురాలు నీలం దుర్గ, నీరుకొండ కార్మికురాలు కామా ప్రమీల వాంతులతో ఆసుపత్రిలో చేరడం జరిగిందన్నారు. చెత్తలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వకుండా తాత్సారం చేయడం సి ఆర్‌డిఏ అధికారులకు తగదన్నారు.కనీసం మాస్కులు కూడా ఇవ్వడం లేదని అన్నారు. తక్షణం రాజధాని పారిశుధ్య కార్మికుల వేధింపుల విషయంలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని, లేని పక్షంలో విజయవాడ సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద కార్మికుల కుటుంబాలతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

జయశేఖరరాజుకు జ్ఞాపిక అందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

సినీ ఆర్ట్ డైరెక్టర్‌కు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌టిఆర్ శకపురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్లో మంగళవారం ఎన్‌టిఆర్ నటించిన పెత్తందార్లు చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. రోజుకొక కళాకారులను సత్కరించే కార్యక్రమంలో ప్రముఖ సాంఘిక నాటక కళాకారుడు, చిత్రకారుడు, సినీ ఆర్ట్ డైరెక్టర్ నక్కల జయశేఖరరాజును నాయకులు ఎం.కోటేశ్వరరావు, టి.వెంకటేశ్వరరావు,డి.ప్రసాద్, ఎస్.శ్రీనివాసరావు, కె.బాబురావు, సయ్యద్ సంషుద్దిన్ తదితరులు ఎన్‌టిఆర్ జ్ఞాపికను అందజేసి సత్కరించారు. థియేటర్ కమిటీ సభ్యులు పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, డి భవాని, ఎస్ సాంబశివరావు, ఈ.శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జగన్, ఎం రాఘవరావు, జి.ప్రసాద్, నరసయ్య, ఎన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జయమోహన్‌ను సత్కరిస్తున్న వెంకయ్య నాయుడు, మాజీ జేడీ లక్ష్మీనారాయణ

ఉత్తమ జర్నలిస్ట్‌గా గిడుతూరి జయమోహన్

ప్రజాశక్తి - తుళ్లూరు

టీవల ఉత్తమ జర్నలిస్ట్ ఉగాది పురస్కారాలకు రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో తాడికొండ నుండి సీనియర్ జర్నలిస్ట్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగంలో (రాజ్ న్యూస్) తాడికొండ నియోజకవర్గం నుండి గిడుతూరి జయ మోహన్ ఎంపికయ్యారు. మంగళవారం గుంటూరులోని రెవెన్యూ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో జయమోహన్‌కు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు,సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం శాలువా కప్పి సత్కరించారు.

అవినీతి జరుగుతున్నా పట్టించుకునే వారేరి..

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్ : పట్టణంలో జరుగుతున్న సైడ్ కాలువల, రోడ్ల నిర్మాణ పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతున్నా పట్టించుకునే నాధుడు లేకుండా పోయారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక పట్టణంలో నిర్మిస్తున్న సైడ్ కాలువలు కూలిపోవడంతో వాటిని ఆయన పరిశీలించి మాట్లాడారు. నాసిరకం సిమెంట్, మెటిరీయల్ వాడుతూ నిర్మాణాలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నతాధికారులకు అనేక సార్లు ఫిర్యాదులు చేశామని, అయినా ఎలాంటి చర్యలు లేవని అన్నారు. నగరంలో వైకాపా నాయకులే కాంట్రాక్టర్ అవతారం ఎత్తి పెద్ద ఎత్తున లూటీ చేస్తున్నారని ఆరోపించారు.. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కూలిన డ్రైన్ అంశంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో పొన్నూరు పట్టణ మండల టిడిపి అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్,బి. బాబురావు, చేబ్రోలు మండల అధ్యక్షులు మైలా వెంకటరామరాజు, నియోజకవర్గం ఎస్సీ సెల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎద్దు సోంబాబులు పాల్గొన్నారు.

వీధి దీపాల మరమ్మతులకు స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరంలో వారం రోజులపాటు వీధిదీపాలపై స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లునగర కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ ఉండి స్తంభాలకు ఉన్న వీధి దీపాలు వెలగని వాటిని వెంటనే పునరుద్ధరించనున్నామని చెప్పారు. నగరంలో పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగట్లేదని ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, బుధవారం నుండి ప్రత్యేకంగా వీధి దీపాల సమస్యల పరిష్కారం కోసం వారం రోజులు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నామన్నారు. నగర ప్రజలు తమ ప్రాంతంలో స్తంభాలు ఉండి లైట్లు వెలగకుంటే నగరపాలక సంస్థ కాల్ సెంటర్ 0863-2345103,104 నంబర్లకు లేదా 9849908391 నంబర్‌కు వాట్సఅప్ చేయవచ్చని తెలిపారు. అలాగే క్షేత్ర స్థాయిలోని జిఎంసి లైన్‌మెన్‌లు తమ పరిధిలో వీధి దీపాలపై నివేదిక ఇవ్వాలని, ప్రజల నుండి అందే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.

పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపాల్, పూర్వ విద్యార్థులు

హిందూ కాలేజి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక మార్కెట్ సెంటర్‌లోని హిందూ కాలేజిలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు జియాలజీ విభాగం నుండి పూర్వ విద్యార్థులు ప్రతిభా పురస్కారాలు, నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో జియాలజీ పూర్వ విభాగాధిపతులు డాక్టర్ ఎ.సుబ్రహ్మణ్యం, స్వర్ణరవికుమార్, కె.రాజేంద్రరావు హాజరై విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమానికి పూర్వ విద్యార్థి నరేష్ కొలిమర్ల అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పిఎం ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, విభాగాధిపతి జాన్‌సాహెబ్, అధ్యాపకులు గురుబ్రహ్మం, బాలశౌరి పాల్గొన్నారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ సిహెచ్.రామకృష్ణమూర్తి, అడ్వైజర్ డాక్టర్ కె.కాళిదాసు విద్యార్థులను అభినందించారు.

సిఆర్‌డిఎ పరిధిలో లేఅవుట్‌ల అభివృద్ధిని వేగవంతం చేయాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

సిఆర్‌డిఎ పరిధిలో తుళ్ళూరు, మంగళగిరి మండాలల్లోని పేదలందరికీ ఇళ్ళ స్థలాల పంపిణీకి అనుకూలంగా లేఅవుట్‌లను అభివద్ది చేసి, ప్లాట్‌ల మార్కింగ్ ప్రక్రియ, ఇంటి పట్టాల పంపిణీ మే 15 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జెసి రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మతో కలసి సీఆర్డీఏ పరిధిలో ఏర్పాటు చేసిన లేఅవుట్ అభివద్ది పనుల సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెదకాకాని, తుళ్లూరు, మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి మండలాల్లోని పేదలు దాదాపు 20వేల మందికి మందికి ఇంటి స్థలాల కేటాయింపునకు మందడం, కష్ణాయపాలెం, నవులూరు, నిడమర్రు, ఐనవోలు గ్రామాల్లో పది లే అవుట్ లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సీఆర్డీఏ పరిధిలో పేదంలందరికీ ఇళ్ళ పథకం ఇంటి స్థలాలు కేటాయింపునకు వివిధ కారణాల వలన లేఅవుట్‌ల ఏర్పాటు ఆలస్యం అయినందున ఇప్పటి నుంచి లేఅవుట్‌ల అభివృద్ధి వేగవంతం చేయాలన్నారు. ప్రతి లేఅవుట్‌లో పనుల పర్యవేక్షణకు జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి, ఈఈ స్థాయి ఇంజినీరింగ్ అధికారిని, డిప్యూటీ సర్వేయర్‌తో

ప్రత్యేక టీంలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సమావేశానికి ఆలస్యంగా వచ్చిన సచివాలయ ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఉద్యోగులు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డిఆర్‌ఒ కె.చంద్రశేఖర్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, ఆర్డీవో ప్రభాకర్ రెడ్డి, హౌసింగ్ పీడీ సాయినాథ కుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

10, 11 తేదీల్లో ఇంపాక్ట్ మెగా ఈవెంట్

ప్రజాశక్తి-గుంటూరు

వ్యక్తిత్వ వికాసం, సామాన్యుల జీవితాలను మార్చే దిశగా నగరంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంపా నాగేశ్వరరావు నేతృత్వంలో ఈనెల 10, 11 తేదీల్లో గుంటూరు వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో మెగా ఈవెంట్ నిర్వహించనున్నట్లు మాస్టర్ మైండ్స్ డైరెక్టర్ ఎం.మోహన్ తెలిపారు. మంగళవారం మెగా ఈవెంట్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ మెగా ఈవెంట్‌లో సుమారు 2వేల మంది విద్యార్థులు, నిరుద్యోగులు, వ్యాపార వేత్తలు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఇంపాక్ట్ గుంటూరు ఇన్‌ఛార్జి చల్లా రవి, డాక్టర్ యద్దనపూడి అరుద్ర పాల్గొన్నారు. ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 9494466389 నంబర్‌లోగానీ, http//gampa.in/events వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

ఆకాల వర్షాలకు నష్టాలపాలవుతున్న రైతులు

తడిసిన మిర్చి, మొక్కజొన్న పంటలను పరిశీలించిన రైతు సంఘం నాయకులు

పంటలను కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వరుసగా కురుస్తున్న వర్షాలకు కళ్లాల్లో ఆరబోసిన మిర్చి, మొక్కజొన్న పంట తడిచిపోవడంతో రైతులు అప్పులపాలవుతున్నారని, ఆ పంటలను కొని ప్రభుత్వం రైతుల్ని ఆదుకోవాలని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రత్తిపాడులోని మిర్చి కళ్లాలను, మొక్కజొన్న పంటను పాశం రామారావు, ఈమని అప్పారావు, బి లక్ష్మణరావు తదితరులు పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులకు పలు సమస్యలను రైతులు తెలిపారు. వరుస వానలతో పూర్తిగా నష్టపోతున్నామని ఏ ఒక్క అధికారి మా వైపు కన్నెత్తి చూడలేదని వాపోయారు. మిర్చికి ధర ఉన్నప్పటికీ వర్షాలకు తడిచిన మిరపకాయలు ఎక్కువగా తాలుకాయలుగా మారాయన్నారు. వాటిని వేరు చేయాలంటే కూలి ఖర్చులుకూడా లేక తాలుకాయలతో మంచి కాయలను కూడా అయినకాడికి అమ్ముకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు రూ. 2లక్షలు ఏడాదికి కౌలురైతుకు ఖర్చు అవుతుందని, ప్రభుత్వం దృష్టిలో మేము అసలు రైతులమే కాదని కౌలు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రత్తిపాడులో మిర్చి, మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు మాట్లాడుతూ అకాల వర్షాలకు తడిచిన మిర్చిని ఆర్‌బికె అధికారులు పరిశీలించి నివేదికను అధికారులకు తెలియజేయాలని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, ఎక్కువ శాతం కౌలు రైతులు నష్టపోయారని తక్షణం సాయం అందించి ఆదుకోవలని డిమాండ్ చేశారు. రైతు భరోసా పంట నష్టపరిహారం రైతుకుల అందేలా చూడాలన్నారు. గత మూడు సంవత్సరాలుగా వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోఉందని, గతేడాది తామర తెగులుతో రైతులు నష్టపోయారన్నారు. వర్షంతో పాటు ఈదురుగాలులకు మొక్కజొన్న నేలవాలడంతో కండెలు వర్షం నీటికి నానడంతో నాణ్యత దెబ్బతిన్న మొక్కజొన్న పంటను నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకట శివ, కౌలు రైతు సంఘం నాయకులు చుక్క యానాదులు, సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, కె ఆదినారాయణ పాల్గొన్నారు.

ఆరెకరాలు మిర్చి.. తడిసిపోయింది

నరాల వెంకటరెడ్డి, కౌలు రైతు.

గత 20 సంవత్స రాలుగా వ్యవసాయం చేస్తున్నాను. ఈ ఏడాది ఆరెకరాలు మిర్చి వేశాను. వరుస వానలతో చేలో పంట అంతా తడిచిపోయింది. కళ్లంలో ఉన్న పంటమీద పట్టాలు కప్పడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. మంచికాయ మొత్తం మూడొంతులు తడిచి తాలుకాయలుగా మారిపోయాయి. ప్రభుత్వం ఆదుకోవాలి.

తాలు ఏరిస్తే కూలి కూడా రాదు

సిరిగిరి శ్రీనివాసరెడ్డి, రైతు.

20 ఎకరాలు మిర్చి సాగు చేస్తున్నాను. అకాల వర్షాలకు ఆరబోసిన పంట మొత్తం తడిచిపోయింది. వరుస వానలతో రంగుమారి మిర్చి పంట మూడొంతులు తాలుకాయలుగా మారిపోయాయి. అమ్ముదామంటే తాలు కాయలంటు ధర దిగ్గొస్తున్నారు. తాలుకాయలు ఏరిద్దామంటే కూలికి కూడా సరిపోవని అన్ని కలిపి అయినకాడికి అమ్ముకుంటున్నాము.

భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం

పొంగిపొర్లిన డ్రైన్లు

ప్రజాశక్తి-తాడేపల్లి : వేసవి కాలంలో తాడేపల్లిలో మంగళవారం భారీ వర్షం నమోదైంది. ఉదయం 11 గంటల నుంచి సమారు నాలుగు గంటల పాటు ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. బోటు యార్డు ఎదురుగా పుష్కరకాలనీ బాధితుల ఇళ్లలోకి నీరు చేరింది. సుందరయ్య నగర్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరి అసౌకర్యంగా మారింది. తాడేపల్లి రైల్వే బ్రిడ్జి దగ్గర వర్షపు నీరు అధికంగా చేరడంతో ద్విచక్ర వాహనదారులు రాకపోకలకు ఇబ్బందుల పడ్డారు. తాడేపల్లి మెయిన్‌రోడ్డులో గణేష్ కళా మందిరం వద్ద పైపులైన్ల మరమ్మతుల కోసం మట్టి తవ్వి రోడ్డు మీద వేయడంతో అటు వాహనాల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలిగింది. భారీ వర్షానికి పెనుమాకలో కల్లాల్లో ఉన్న పసుపు పంట తడిచిపోయి భారీ నష్టం వాటిల్లింది. ఎకరానికి రూ.లక్ష నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. తాడేపల్లిలో పసుపు రైతులు రూ.25 లక్షల మేర నష్టపోయారు. మొక్కజొన్న, జొన్న పంటకు కూడా వర్షం తీవ్ర నష్టం కలిగించింది. ఈ సంవత్సరం గిట్టుబాటు ధర సరిగ్గా రాకపోవడంతో కొద్దికాలం అగితే ధర వస్తుందని కల్లాలోనే రైతులు పంటను ఉంచారు. అకాల వర్షంతో మొత్తం తుడిచిపెట్టుకుపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే ఎన్యుమరేషన్ పూర్తిచేసి రైతులకు నష్టపరిహారం అందించాలని రైతు సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు మోదుగుల శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో కోరారు.

తాడేపల్లిలో

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలో మంగళవారం భారీ వర్షం కురిసింది. సోమవారం తెల్లవారుజామున భారీ వర్షం పడింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ఎక్కడ నీరు అక్కడ నిలిచిపోయింది. దీనివల్ల వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు పడ్డారు.